www.prajasakti.com

ప్రజాశక్తి

గురువారం 24 ఏప్రిల్ 2025

5



ముగిసిన అంగన్‌వాడీ పౌష్టికాహార పక్షోత్సవాలు

ప్రజాశక్తి - కాట్రేనికోన

బి.దొంతికుర్రు అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికాహార పక్షోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని ముమ్మిడివరం ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సిహెచ్.జయవాణి మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలకు రెండు సంవత్సరాలలోపు పిల్లల పోషణపై అవగాహన కల్పించారు. స్థానిక సర్పంచ్ గిడ్డి ఈశ్వరి మాట్లాడుతూ చిన్నవాటి నుండి పిల్లలకు మంచి ఆహార అలవాట్లు, పరిసరాల పరిశుభ్రత ను నేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక విఆర్ఒ, సెక్టార్ అంగన్ వాడీ కార్యకర్తలు, గర్భిణులు, బాలింతలు, పిల్లలు పాల్గొన్నారు.



పాల్గొన్న అధికారులు తదితరులు

10 ఫలితాల్లో జిల్లా వెనకబాటు


- 15వ స్థానానికే పరిమితం
- 82.24 శాతం ఉత్తీర్ణత
- ఉత్తీర్ణతలో బాలికలదే పైచేయి

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పదో తరగతి ఫలితాల్లో కాకినాడ జిల్లా 82.24 శాతం ఉత్తీర్ణతతో రాష్ట్రంలో 15 స్థానం సాధించింది. ఈ సారి కూడా బలికలే పై చేయి సాధించారు.

ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాగా వున్నప్పుడు మెరుగైన ఫలితాలు సాధించిన జిల్లా గత మూడేళ్ళుగా వెనుకబడి పోతుంది. ఈఏడాది జరిగిన పరీక్షల నేపథ్యంలో బుధవారం విడుదలైన ఫలితాల్లో మెరుగైన రిజల్ట్స్ సాధించామని విద్యాశాఖ అధికారులు తెలిపారు. ఈ పరీక్షలకు బాలురు 13 వేల 708, బాలికలు 13 వేల 660 మందితో మొత్తం 27 వేల 368 మంది హాజరయ్యారు. వారిలో బాలురు 10 వేల మంది 850 మంది, బాలికలు 11 వేల 658 మందితో మొత్తం 22 వేల 508 మంది ఉత్తీర్ణత సాధించారు. బాలురలో 79.15 శాతం, బాలికల్లో 85.34 శాతంతో మొత్తం 82.24 శాతం ఈ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించారు.

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాగా వున్నప్పుడు 2016-17లో 97.97 శాతం, 2017-18లో 97.61 శాతం, 2018-19 లో 98.19 శాతం, 2019-20లో నూరు శాతం, 2020-21 లో నూరు శాతం, 2021-22లో కేవలం 65.83 శాతం, జిల్లాల విభజన తర్వాత కాకినాడ జిల్లాలో 2022-23 లో 68.02 శాతం, 2023-24 లో 80.83 శాతం, ఇప్పుడు 2024-25లో 82.24 శాతం ఫలితాలు వచ్చాయి.



ఫలితాలపై సంతృప్తి


జిల్లాలో పదో తరగతి ఫలితాలు సంతృప్తినిచ్చాయని కాకినాడ జిల్లా విద్యాశాఖ అధికారి పిల్లి రమేష్ అన్నారు. బుధవారం ఆయన జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పదో తరగతి పాసైన విద్యార్థులకు, ఉపాధ్యాయ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో కాకినాడ జిల్లాకు 15వ స్థానం మాత్రమే దక్కడం కొంత బాధాకరమైన విషయం అన్నారు. ఉత్తీర్ణత సాధించని విద్యార్థులు దిగులు పడవద్దని వారికి మరో అవకాశం ఉందన్నారు. అందువల్ల పట్టుదలతో చదవాలని డీఈవో సూచించారు.

మే 19 నుంచి సప్లిమెంటరీ

అడ్వాన్ సప్లిమెంటరీ పరీక్షలు మే 19 నుండి 28 తేదీ వరకు వుంటాయని అధికారులు తెలిపారు. ఈ పరీక్షలకు హాజరు కావాలని అనుకునే అభ్యర్థులు రీకౌంటింగ్, రీ-వెరిఫికేషన్ ఫలితాల కోసం వేచిచూడకుండా ఈ నెల 24 నుంచి వచ్చే నెల 1 లోపుగా ఆలస్య రుసుము లేకుండా, మే 1 నుంచి 18 వరకూ రూ.50 ఆలస్య రుసుముతో పరీక్ష ఫీజు చెల్లించాలని సూచించారు. త్వరలోనే మార్కుల మెమోలు అధికారిక వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చునని తెలిపారు. నిర్ణీత సమయానికి ఆయా పాఠశాలలకు మార్కుల సర్టిఫికెట్లు పంపిస్తామని తెలిపారు. రీ కౌంటింగ్ కోసం ప్రతి సబ్జెక్టుకూ రూ.500, రీ వెరిఫికేషన్ కోసం ప్రతి సబ్జెక్టుకూ రూ.1000 చెల్లించాల్సి ఉంటుందని అధికారులు వెల్లడించారు.

భాష్యం విద్యార్థికి స్టేట్ ఫస్ట్ ర్యాంక్

కాకినాడ : కాకినాడ భాష్యం స్కూల్ పదో తరగతి విద్యార్థిని యాళ్ల నేహాంజని 600కి 600 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ఫస్ట్ ర్యాంక్ సాధించినట్టు భాష్యం కాకినాడ శాంతినగర్ శాఖ జోనల్ ప్రిన్సిపల్ వల్లూరి గోవిందరాజు తెలిపారు. తాను ఐఐటిలో చేరి ఐఎఎస్ సాధించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తానని నేహాంజని తెలిపింది. అనంతరం ఉత్తీర్ణత సాధించిన నేహాంజలిని పుష్పగుచ్ఛాలిచ్చి అభినందించారు. ఇంతటి ఉత్తీర్ణ సాధించిన పట్ల ఉపాధ్యాయులను, సిబ్బందిని గోవిందరాజు అభినందించారు.



యాళ్ల నేహాంజలి

కార్మిక నగర్‌లో డ్రెయినేజీ శుభ్రం చేయాలి

సిపిఎం డిమాండ్

ప్రజాశక్తి - అమలాపురం

పట్టణంలోని కార్మికనగర్‌లో తక్షణం డ్రెయినేజీ శుభ్రం చేయాలని అధికారులను సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు జిల్లా కమిటీ సభ్యులు జె.దుర్గాప్రసాద్ కోరారు. గత నెల సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా చైతన్య సైకిల్ యాత్రలు నిర్వహించారు. అమలాపురం పట్టణం కార్మిక నగర్‌లో కొన్ని సమస్యలను గుర్తించామని, ఈ సమస్యలు మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లామని కారెం వెంకటేశ్వరరావు, జె.దుర్గాప్రసాద్ పేర్కొన్నారు. వీటి పరిష్కారానికి నేటికీ నోచుకోలేదని వారు అన్నారు. బుధవారం కార్మికనగర్ లోని పలు ప్రాంతాలను సందర్శించిన సందర్భంగా నెరోడ్లకు ఒకవైపు కూడా డ్రైనేజీ శుభ్రం చేయడం లేదన్నారు. మంచినీటి కుళాయి ద్వారా నీటి సరఫరా చేస్తున్న అరకొరగా వస్తున్నాయని అన్నారు. మురికి నీరు వస్తుందని స్థానికులు వాపోయారని కారెం వెంకటేశ్వరరావు, దుర్గాప్రసాదర్ తెలిపారు. కార్మిక నగర్ నుండే స్థానిక మున్సిపల్ కమిషనర్‌తో సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు ఫోన్లో మాట్లాడారు. తక్షణం డ్రైనేజీ శుభ్రం చేయించాలని, మంచినీటి సమస్య పరిష్కారం చేయాలని ట్యాంకుల ద్వారా మంచినీటిని సరఫరా చేయాలని కోరారు. అలాగే కార్మిక నగర్ ఆనుకుని కొంతమంది పేదలు జిరాయితీ భూమి కొనుగోలు చేసుకున్నారన్నారు. వాటిని తక్షణం ప్రభుత్వ రిజిస్ట్రేషన్ చేసి వారికి మౌలిక వసతులైన రోడ్లు మంచినీళ్లు కుళాయిలు కరెంట్ సౌకర్యం కల్పించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానికులు సిరి సీతారత్నం, సుబ్బలక్ష్మి, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.



కార్మిక నగర్ లో పర్యటిస్తున్న సిపిఎం బృందం

ప్రణాళికాబద్ధంగా గ్రామాల అభివృద్ధి

మంత్రి సుభాష్

ప్రజాశక్తి - రామచంద్రపురం

గ్రామాలను ప్రణాళికబద్ధంగా అభివృద్ధి చేస్తామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. కె. గంగవరం మండలం సత్యవాడ గ్రామంలో రూ.89.30 లక్షలతో నిర్మించిన సిసి రోడ్లు, డ్రెయినేజీలను బుధవారం మంత్రి ప్రారంభించారు. సత్యవాడ గ్రామంలో జాతీయ ఉపాధి హామీ చట్టం, మండల ప్రజా పరిషత్ నిధులతో 21 సీసీ రోడ్లు, ఒక డ్రెయినేజీ నిర్మాణానికి సంబంధించిన అభివృద్ధి పనులను ప్రారంభించారు. మంత్రి మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పనకు కూటమి ప్రభుత్వం చిత్త శుద్ధితో పనిచేస్తుందన్నారు. దేశాభివృద్ధిలో గ్రామాల పాత్ర కీలకమైనదన్నారు. గత వైసిపి పాలనలో ప్రజలకు మౌలిక సదుపాయాలు సైతం కల్పించలేని స్థితిలో పాలన చేశారని విమర్శించారు. గత ఐదేళ్లలో అభివద్ధిని అటకెక్కించారన్నారు. ప్రణాళిక బద్ధంగా రామచంద్రపురం నియోజవర్గం అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేసి ముందుకు తీసుకెళ్తానన్నారు. ఆయా గ్రామాల్లో ఉన్న సమస్యలపై సమగ్ర నివేదిక తయారుచేసి నిధులు రప్పించేందుకు కృషి చేస్తానన్నారు. ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వ 10 మాసాల పాలనలో అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ ప్రజల మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపిపి పంపన నాగమణి, ఎంపిడిఒ ఎం.శ్రీనివాసరావు, తహశీల్దార్ బి.మృత్యుంజయరావు, పంచాయతీ సెక్రెటరీ జె సూర్య గౌతమి, జెఇ యేసు రత్నం, వ్యవసాయ శాఖ ఎడి బి.రవికుమార్, ఎఇ బలుసు రవి, ఎలక్ట్రికల్ ఎఇ టి.భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.



సభలో మాట్లాడుతున్న మంత్రి సుభాష్

ఇసుక నిల్వలను స్టాక్ యార్డుల్లో భద్రపరచాలి

ప్రజాశక్తి - అమలాపురం

జిల్లాలో రుతు పవనాల సీజన్ వర్షాకాలంలో భవన నిర్మాణ రంగ అవసరాలకు సరిపడా ఇసుక నిల్వలను స్టాక్ యార్డులలో భద్రపరచాలని కమిటీ సభ్యులను జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లాస్థాయి ఇసుక కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ ప్రతిపాదించిన పలు అంశాలపై కమిటీ సభ్యులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో రహదారులకు దగ్గరగా ఉన్న ఇసుక రీచులలో స్టాక్ యార్డ్ లను నిర్వహించి ఇసుక నిల్వలు చేయాలని ఆదేశించారు. రావులపాలెం స్టాక్ యార్డ్లో 1,10,000 మెట్రిక్ టన్నుల ఇసుక నిలువలు మాత్రమే ఉన్నాయని, మిగిలిన గోపాలపురం, జొన్నాడ, అమలాపురం స్టాక్ పాయింట్లో కూడా గరిష్టంగా ఇసుక నిల్వలు చేయాలన్నారు. స్టాక్ పాయిం ట్లు ఆవాసాల మధ్య కాకుండా సంబంధిత తాహశీల్దార్ క్లియరెన్స్ సర్టిఫికెట్ పొందుతూ స్టాక్ పాయింట్లను ఏర్పాటు చేసుకోవాలని కమిటీ సభ్యులకు సూచించారు. ఇటీవల కొత్తపేట మండలంలో ప్రతిపాదిత ఐదు సెమీ మెకనైజ్డ్ రీచులకు నిర్వహణకు సంబంధించి టర్నోవర్ నెట్వర్క్ ఇసుక తవ్వకాలు నిర్వహణ కొరకు తుది నివేదిక నేటి సాయంత్రానికి రూపొందించిన ఎడల గురువారం ఏజెన్సీని ఎంపిక చేస్తారన్నారు. కపిలేశ్వరపురం మండలంలో పట్టా భూములలో ఇసుక సేకరణ కొరకు ఆరు రీచులకు గాను నాలుగు రీచ్ లకు పర్యావరణ అనుమతులు వచ్చేయన్నారు. వీటి తవ్వకాలకు త్వరలో అనుమతులు ఇస్తారన్నారు. ఈ కార్యక్రమంలో జెసి టి.నిషాంతి, గోదావరి హెడ్ వర్క్స్ ఇఇ కాశీ విశ్వేశ్వరరావు, భూగర్భ గనుల శాఖ సహాయ సంచాలకులు ఎల్.వంశీధర్ రెడ్డి, జిల్లా కాలుష్య నియంత్రణ మండలి అధికారి శంకరరావు, డిపిఒ శాంతిలక్ష్మి, ఆర్‌డిఒ డి.శ్రీనివాసరావు, జిఎస్‌డబ్ల్యూ ఎస్ కోఆర్డినేటర్ సువిజయ్, రియాల్టీ ఇన్‌స్పెక్టర్ సుజాత తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్

ఐ.పోలవరం మండలంలో 97.65 శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి -ఐ.పోలవరం

టెన్త్ ఫలితాల్లో మండలంలో 641మంది విద్యార్థులు పరీక్షలో హాజరు కాగా వారిలో 626 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని, ఉత్తీర్ణతా శాతం 97.65 అని బుధవారం మండల విద్యాశాధికారులు ఎన్ .కొండారెడ్డి, వి.సురేష్ బాబు తెలిపారు. వారు బుధవారం విలేకర్లతో మాట్లాడుతూ మండలంలో ప్రథమ స్థానంలో ఉత్తీర్ణత సాధించిన జి.వేమవరం జెడ్‌పి.పి హైస్కూల్ విద్యార్థి పెనుమాల నాగవైష్టవి 584 , ద్వితీయ స్థానంలో కేశనకుర్రు జెడ్‌పిపి హైస్కూల్ విద్యార్థి యు.వి.సతీష్ 576 , తృతీయ స్థానంలో ఐ.పోలవరం జెడ్‌పిపి హైస్కూల్ విద్యార్థి యు.బి.సత్యశ్రీ 574 మార్కులు సాధించారని అన్నారు. ఈ విద్యార్థులను స్థానిక ఎంఎల్‌ఎ దాట్ల సుబ్బ రాజు, ఎంఎల్‌సి పేరాబత్తుల రాజశేఖర్ తదితరులు అభినందించారు.

కపిలేశ్వరపురం మండలంలో 95 శాతం ..

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

టెన్త్ ఫలితాల్లో కపిలేశ్వరపురం మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు 95 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. మండలంలోని 8 ప్రభుత్వ పాఠశాలలు, 3 ప్రయివేటు పాఠశాలలకు గాను 470 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా వీరిలో447మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా 23 మంది విద్యార్థులు ఫెయిల్ అయినట్లు ఎంఇఒ కె.తాతారావు తెలిపారు 8 ఉన్నత పాఠశాలలకు గాను వాకతిప్ప జడ్‌పి ఉన్నత పాఠశాల నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు.మరో మూడు ప్రయివేటు పాఠశాలలు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు.

టెన్త్ ఫలితాల్లో మోడరన్ విద్యార్థుల సత్తా

ప్రజాశక్తి - రామచంద్రపురం

బుధవారం ప్రకటించిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో రామచంద్రపురం పట్టణంలో మోడరన్ హైస్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. ఈ సందర్భంగా అకడమిక్ డైరెక్టర్ ఎ.రమాదేవి మాట్లాడుతూ పి.స్వాతి -582,ఆర్. ఎల్.సాహితి -576, ఎం.ప్రసన్న -571, ఎస్ఎల్.లాలస -569, ఎస్ఎస్.మనోహర్-567, ఎఎస్ఎస్.ప్రణతి-567, జిఎన్.సంయుక్త-567 మార్కులు సాధించా రన్నారు. ఇలా 500 పైబడి 32 మంది సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మోడరన్ విద్యాసంస్థల అధినేత జివి.రావు మాట్లాడుతూ గ్రామీణ నేపథ్యంతో కూడిన తమ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించడం అభినందనీయ మని అన్నారు. ఈ సందర్భంగా అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను విద్యాసంస్థల అధినేత జివి.రావు, అకాడమిక్ డైరెక్టర్ ఆర్.ఉమాదేవి, ఎం.చిట్టిబాబు, మోడల్ స్టాఫ్ అభినందించారు.



విద్యార్థులను అభినందిస్తున్న జివి.రావు

వివేకానంద విద్యార్థుల విజయభేరి

100 శాతం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు

ప్రజాశక్తి - రాజోలు

టెన్త్ ఫలితాలు బుధవారం విడుదలయ్యాయి. మలికిపురం మండలంలోని వివేకానంద స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు ఆర్.నేహా శ్రీ 577, ఎన్.దీక్షిత 574, ఎం.సాహితీ 562, పి.బాలాజీ రంకుమార్ 555, ఆర్.జోషేప్ 552, సిహెచ్.మాధవ్ వెంకట శ్రీనివాస్ 550, జి.మనోజ్ పాల్ 549, డి.నైషిక 541, ఎం.చింటు 514, మార్కులతోలి 100 శాతం ఉతీర్ణత సాధించారు. పరీక్షకు హాజరైన 20 మందిలో 550 పైబడి ఆరుగురు విద్యార్థులు, 500 మార్కులు దాటి 10 మంది విద్యార్థులు సాధించారని, ప్రథమ శ్రేణి 18 మంది, ద్వితీయ శ్రేణిలో ఇద్దరు పాఠశాల స్థాయిలో విజయం సాధించారని కరెస్పాండంట్ ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన అభినందన కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులకు స్కూల్ కరెస్పాండంట్ పివివి.వరప్రసాద్ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విద్యార్థినులకు అభినందనలు తెలుపుతున్న కరస్పాండెంట్

పది ఫలితాల్లో బాలికలదే హవా

ప్రజాశక్తి - అమలాపురం

రాష్ట్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన టెన్త్ పరీక్షా ఫలితాల్లో జిల్లా వ్యాప్తంగా బాలికల హవా కొనసాగింది. జిల్లాలో మొత్తం 18871 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా వీరిలో 17253 మంది ఉత్తీర్ణత సాధిం చగా 1618 మంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారని డిఇఒ ఎం.షేక్ సలీం బాషా ఒక ప్రకటనలో జిల్లా వ్యాప్తంగా బాలురు 9392 మంది పరీక్షకు హాజరు కాగా 8420 మంది ఉత్తీర్ణత సాధించారు. జిల్లావ్యాప్తంగా బాలికలు 9479 మంది పరీక్షకు హాజరు కాగా 8833 మంది ఉత్తీర్ణత సాధించారు. జిల్లాలో మొత్తం 91.43 శాతం ఉత్తీర్ణత సాధించారు.



సాయి గణేశ్వరి

శ్రీ వాగ్దేవి స్కూల్ విజయ ఢంకా

పదోతరగతి ఫలితాల్లో అమలాపురం శ్రీవాగ్దేవి స్కూల్ విజయ ఢంకా మోగించింది. శ్రీవాగ్దేవి స్కూల్లో 10 వ తరగతి చదువుతున్న పిచ్చిక జాహ్నవి నాగ సాయి గణేశ్వరి 596 మార్కుల జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచింది. ఆదిత్య స్కూల్ గొల్లగూడెం నందు పరీక్షకు హాజరైన 40 మంది విద్యార్థులు 600 మార్కులకు గాను 500 మార్కులు దాటి ఫలితాలు సాధించారు. 600 మార్కులకు 593 మార్కులతో ఎస్.కౌషికీ మొదటిస్థానం, 592 మార్కులతో పి.రోహిత్ రెండవ స్థానం, 591మార్కులతో కె.ఈక్షిత మూడవస్థానం కైవసం చేసుకున్నారు. 93 శాతం స్కూల్ ఏవరేజ్ తో 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. విద్యార్థులందరికీ ఛైర్మన్ ఎన్.శేషారెడ్డి, ,డైరెక్టర్ ఎన్.శృతిరెడ్డి, ప్రిన్సిపల్ కె.లక్ష్మీదేవి అభినందనలు తెలియజేశారు.



కందికుప్ప జడ్‌పి హైస్కూల్ విద్యార్థిని శ్రీ రక్షితకు పలువురి అభినందనలు

కాట్రేనికోన మండలంలో 98 శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి - కాట్రేనికోన

పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రయివేటు పాఠశాలలకు దీటుగా జిల్లా ప్రజా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారని మండల విద్యాశాఖ అధికారి వెంకటరమణ తెలిపారు. మండల వ్యాప్తంగా 595 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలకు హాజరవ్వగా 581 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. 98 శాతం ఉత్తీర్ణతతో జిల్లాలోనే కాట్రేనికోన మండలం ద్వితీయ స్థానంలో నిలిచిందని వెంకటరమణ పేర్కొన్నారు. కందికుప్ప జడ్‌పి హైస్కూల్ కి చెందిన బడుగు శ్రీ రక్షిత 582 మార్కులతో మండలంలో ప్రథమ స్థానంలో నిలిచినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా బడుగు శ్రీ రక్షిత ను ఉపాధ్యాయులతో పాటు పలువురు అభినందించారు.

బాలికోన్నత పాఠశాల హ్యాట్రిక్ విజయం

ప్రజాశక్తి - రాజోలు

పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో బుధవారం విడులయ్యాయి. ఈ ఫలితాల్లో రాజోలు బాలికోన్నత పాఠశాల వరుసగా మూడవసారి మండలం మొదటి స్థానంలో నిలిచి హ్యాట్రిక్ విజయం సాధించిందని ఎంఇఒలు ఎన్.మనోహర్, టిఎస్‌కెడి.ప్రసాద్‌రావు తెలిపారు. వెత్సం జాహ్నవి 584 మార్కులతో పాఠశాల ప్రథమ స్థానంతో పాటు, మండలం మొదటి స్థానం, కామాడి రమ్య 584 మార్కులతో పాఠశాల ద్వితీ య స్థానం, శ్రీకన్య 576 మార్కులతో పాఠశాల తతీయ స్థానం సాధించగా మొత్తం 16 మంది విద్యార్థినులు 500 పైబడి మార్కు లు సాధించారని ప్రధానోపాధ్యాయురాలు ఎం.సుహాసిని తెలిపారు.

కూటమి నేతల అభినందన

పదవతరగతి పరీక్షలో 500లకు పైబడి మార్కులతో సత్తా చాటిన రాజోలు జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలకు చెందిన 16 మంది విద్యార్థునులను కూటమి నేతలు శాలువాలతో ఘనంగా సత్కరించి, స్వీట్ బాక్సులు అందించారు. పాఠశాల ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థినులకు రాజోలు గ్రామ శాఖ అధ్యక్షుడు, రాజు సెల్ కార్నర్ అధినేత కాట్న రాజు సెల్ ఫోన్లను బహూకరించారు. ఈ కార్యక్రమంలో విద్యాకమిటీ ఛైర్మన్ బొమ్మిశెట్టి రాము, కూటమి నేతలు గుండాబత్తుల తాతాజీ, సూరిశెట్టి శ్రీను, అడబాల విజయ్, కోళ్ల బాబి, కడలి నీటిసంఘం అధ్యక్షుడు ఉలిశెట్టి లక్ష్మణ్ రావు, దారపురెడ్డి బాబ్జి, రావి మురళి, ఉలిశెట్టి అన్నపూర్ణ, రేఖపల్లి శ్రీను, బొమ్మిడి మహేష్, విప్పర్తి సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థినిని అభినందిస్తున్న నాయకులు, ఉపాధ్యాయులు

గొల్లవిల్లి ఉన్నత పాఠశాల విద్యార్థుల జయభేరి

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

పదో తరగతి ఫలితాల్లో గొల్లవిల్లి జడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థులు జయభేరి మోగించారు. మండలంలోని ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను గొల్లవిల్లి ఉన్నత పాఠశాలకు చెందిన అక్కల జోషిక ప్రియ 600 మార్కులకు 583, గనిశెట్టి శేష పద్మ వైష్ణవి 580, గనిశెట్టి కరుణ సాయి శ్రీ సౌజన్య 573 మార్కులు సాధించి మండల టాపర్లు గా నిలిచారు. పదో తరగతి ఫలితాల్లో మండలం 97 శాతం ఉత్తీర్ణత సాధించింది.



జోషిక ప్రియ



శేష పద్మ వైష్ణవి

రావులపాలెం మండలంలో 79.3 శాతం ..

ప్రజాశక్తి - రావులపాలెం

టెన్త్ ఫలితాల్లో మండలంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. మండలంలోని మొత్తం తొమ్మిది జడ్‌పి ఉన్నత పాఠశాలలోని మొత్తం 598 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా, 474 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారన్నారు. 79.3 శాతం ఉత్తీర్ణులయ్యారన్నారు. పొడగట్లపల్లి జడ్‌పి ఓరియంటల్ ఉన్నత పాఠశాల -96 శాతంతో మండలంలో మొదటి స్థానంలో నిలిచింది. మండలంలోని మూడు స్థానాలు సాధించిన విద్యార్థులు వాసంశెట్టి టింపు సాయి ఇంద్రశ్రీ, రావులపాలెం జడ్‌పి బాలికల ఉన్నత పాఠశాల ప్రథమ స్థానం, కె.యశస్విని నాగశ్రీ ఈతకోట జడ్‌పి ఉన్నత పాఠశాల ద్వితీయ స్థానం, అత్తిలి పూజిత పొడగట్లపల్లి జడ్‌పి ఓరియంటల్ ఉన్నత పాఠశాల తృతీయ స్థానం సాధించారు. అలాగే ప్రయివేటు యాజమాన్యంలో మండలంలో పది ప్రైవేటు పాఠశాలలోని పరీక్షకు హాజరైన వారు 537 గాను ఉత్తీర్ణులు అయిన విద్యార్థులు 529 గాను ఉత్తీర్ణత శాతము 98.5 శాతం సాధించారు. విద్యార్థులను ఎంఇఒలు, పాఠశాల విద్యాకమిటీ ఛైర్మన్ లు అభినందించినారు.

గురుకుల విద్యార్థినుల ప్రతిభ

ప్రజాశక్తి - ముమ్మిడివరం

కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా గురుకుల పాఠశాల విద్యార్థినిలు అత్యుత్తమ ఫలితాలు సాధించి ప్రతిభ చాటారని ముమ్మిడివరం అంబేద్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ టి గంగాభవాని బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలోని ఠానేలంక పంచాయతీ పరిధిలోని గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థినిలు టెన్త్ ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు సాధించారన్నారు. పాఠశాలకు చెందిన 73 మంది పరీక్షలకు హాజరు కాగా వీరిలో 72 పాసై 99 శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. వీరిలో రేవు త్రివింద కేశవ 544/600 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలవగా, పి.స్వీటీ 537 ద్వితీయ స్థానం, ఎ.అశ్వని 534 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారన్నారు. 500 మార్కులకు పై బడి 19 మంది నిలిచారన్నారు.

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు..

ప్రయివేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి విజయ దుందుభి మోగించారని ఇన్‌ఛార్జ్ ఎంఇఒ ఆర్.ఉదయ భాస్కర్ పేర్కొన్నారు. పది ఫలిత్లాల్ల నగర పంచాయతీ పరిధిలోని జడ్‌పి బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని జె. అనూష 582 మార్కులతో మండలంలో ప్రథమ స్థానం, అలాగే గాడిలంక జడ్‌పి పాఠశాల విద్యార్థులు సందీప్ 578, ఎస్.వి. రవీంద్ర 576 మార్కులు సాధించి ద్వితీయ, తృతీయ స్థానాలతో నిలిచారన్నారు. నిరుపేద కుటుంబ నేపథ్యానికి చెందిన విద్యార్థులు టాపర్సుగా నిలవడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. మండలంలో 600 మంది పరీక్షలకు హాజరు కాగా 570 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు.


మామిడికుదురు మండలంలో 95.9 శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి - మామిడికుదురు

టెన్త్ పరీక్షలలో మామిడికుదురు మండలంలో విద్యార్థులు 95.9 శాతం ఉత్తీర్ణులయ్యారని ఎంఇఒ లక్ష్మీ నారాయణ, వెంకన్న బాబుతో తెలిపారు. 12 జడ్‌పి ఉన్నత పాఠశాలల్లో 503 విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 471 విద్యార్థులుఉతీర్ణులయ్యారన్నారు. మొగలికుదురు హై స్కూల్ నుండి కె.మహాలక్ష్మి (586) , కె.శ్రీకళ (586) మార్కులతో మండల సాయిలో మొదటి స్థానం పొందార న్నారు. మామిడికుదురు హై స్కూల్ నుండి కుశ్నూమ్ జహార (576) మార్కులతో విద్యార్థిని ద్వితీయ స్థానం, లూటుకుర్రు హైస్కూల్ నుండి బోనం సత్య మౌళిక్య (574) మార్కులతో తతీయ స్థానం సాధించారన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో 342 విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 339 విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని అన్నారు. శ్రీచైతన్య పాఠశాల మొగలికుదురు నుంచి ఎం.సాయి సహస్ర (593), ఎం.అభినాష్ (593), కె.సత్య నరసింహ (593) మార్కులతో విద్యార్థులు మొదటి స్థానం పొందారు. శ్రీచైతన్య పాఠశాల మొగలికుదురు నుంచి గుంటు లోకేష్‌కుమార్ (592) ద్వితీయ, ఎన్.సిగ్గరిషిత (591), ఎం.ఆదినారాయణ కృష్ణ (591), కె.మధు వల్లి (591) మార్కులతో విద్యార్థిని తృతీయ స్థానం పొందారన్నారు.



కె.మహాలక్ష్మి



కె.శ్రీకళ

'కాంతి భారతి' విద్యార్థిని ప్రతిభ


ప్రజాశక్తి - కొత్తపేట

టెన్త్ ఫలి తాల్లో మండల ప్రథమ స్థానంలో ప్రయివేటు పాఠశాల కాంతి భారతి విద్యార్థిని కురసా తన్మయి శ్రీ లక్ష్మి షణ్ముఖి 590 మార్కులతో ప్రథమ, (587 మార్కులతో జడ్‌పి బాలికల ఉన్నత పాఠశాల కొత్తపేట విద్యార్థిని షయ్యద్ రషీద్ బేగం ప్రథమ స్థానం నిలిచారు. మండలంలో ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల నుండి 919 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు అవ్వగా 776 మంది ఉత్తీర్ణత సాధించారు. ప్రభుత్వ పాఠశాలలు 80 , ప్రయివేటు పాఠశాలలు 98 శాతం ఉత్తీర్ణత సాధించాయి. 584 మార్కులతో జడ్‌పి ఉన్నత పాఠశాల వానపల్లి విద్యార్థిని బళ్ల వాణి శ్రీవిద్య ద్వితీయ, 578 మార్కులతో జడ్‌పి ఉన్నత పాఠశాల వానపల్లి విద్యార్థిని పిల్లి లక్ష్మి ప్రణవ్య తృతీయ స్థానంలో నిలిచారు. అలాగే ప్రయివేటు పాఠశాలలో 585 మార్కులతో ఆక్స్‌ఫర్డ్, భాష్యం, సెయింట్ జాన్స్ విద్యార్థులు కొమ్ముల సుందర్ గణి కమ్ము, ముందురి సాయి సత్య ఆశ్లేష, జక్కంశెట్టి హర్షిత ద్వితీయ స్థానంలో నిలిచారు.



తన్మయి

కార్టూ'నిజం'



విచ్చలవిడిగా ఫార్మసీలు

- అర్హత లేని సిబ్బందితో నిర్వహణ
- డాక్టర్ల చీటీ లేకున్నా మందుల విక్రయం

నేరాలు ఘోరాలు

చోరీ కేసుల్లో నిందితుల అరెస్టు

ప్రజాశక్తి - దేవరపల్లి

దేవరపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల జరిగిన వరుస దొంగతనాల కేసులలోని ఆరుగురు నిందితులను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి సుమారు రూ.5 లక్షల విలువైన కెమెరాలు, ల్యాప్‌టాప్, హార్డ్ డిస్కులు, ప్రింటర్లు, మానిటర్‌లతోపాటు ఒక కారు, రాయల్ ఎన్‌ఫీల్డ్ మోటార్‌సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నట్లు సిఐ నాయక్ తెలిపారు. బుధవారం నిర్వహించిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 17వ తేదీ తెల్లవారుజామున దేవరపల్లి మెయిన్ రోడ్డులోని ఆర్‌కె ఫోటో స్టూడియో, నిడదవోలులోని మరో రెండు ఫోటో స్టూడియోలలో షట్టర్ తాళాలు పగలగొట్టి లోపల గల విలువైన సామాగ్రిని నిందితులు చోరీ చేసినట్లుగా గుర్తించారు. ఈ మేరకు నమోదైన కేసులను చేధించేందుకు పోలీసుల బృందాలు గుంటూరు, విజయవాడ, కోదాడ, పశ్చిమ గోదావరి జిల్లాలకు చెందిన షేక్ సమీర్ ఫైజల్(21), అల్లాడి నాగమణికంఠ ఈశ్వరమణి(24), నాగదాసరి మెసిమన్ అనే సిమ్(25), రామిశెట్టి దేవీప్రసాద్(21), మనగంటి గోపి(25), జెల్లి వెంకట సూర్య సత్య మణి సాయి కీర్తన (24)లను అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. నిందుతులు ముందస్తుగా దొంగతనం చేయబోయే ప్రదేశంలో రెక్కీ నిర్వహించిన అనంతరం రాత్రివేళ జన సంచారం లేని సమయాలలో దొంగతనాలు చేసేవారని అన్నారు. స్వల్పకాలంలో ఈ కేసులను చేధించి దొంగలను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన ఎస్ఐలు సుబ్రహ్మణ్యం, సతీష్‌కుమార్‌లతోపాటు, సిబ్బందిని ఆయన అభినందించారు.

బెల్టు షాపుపై దాడి.. ఇద్దరి అరెస్ట్

ప్రజాశక్తి - కాట్రేనికోన

కాట్రేనికోన గ్రామ శివారు వేట్లపాలెంలో నిర్వహిస్తున్న బెల్టు షాపుపై కాట్రేనికోన పోలీసులు ఆకస్మిక దాడి చేశారు. ఈ దాడిలో కొప్పడి సత్యనారాయణ, కొప్పాడి నాగబాబులను అరెస్టు చేశారు. . ఈ దాడిలో 180 ఎంఎల్ మద్యం సీసాలు 464, బీరు సీసాలు 108 స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ అవినాష్ తెలిపారు.

యువకుని మృతదేహం లభ్యం

ప్రజాశక్తి - రౌతులపూడి

ప్రమాదవశాత్తు ఏలేరు ఎడమ కాలువలో మంగళవారం గల్లంతయిన గుమ్మరేగుల గ్రామానికి చెందిన వెంటూరి జయాబాబు(29) మృతదేహం బుధవారం లభించింది. అతని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తుని ఏరియా ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెంకటేశ్వరరావు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - గొల్లప్రోలు

మండలంలోని వన్నెపూడి జాతీయ రహదారిలోని డివైడర్‌లో మొక్కలకు నీళ్లు పోస్తున్న ట్యాంకర్‌ను చెన్నైకి వెళ్తున్న వ్యాన్ వేగంగా బుధవారం ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో వ్యాన్ డ్రైవర్ అమరాసన్‌కు బలమైన గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని ప్రత్తిపాడు ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నేపథ్యంలో అతని ఆరోగ్యం విషమించి మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రామకృష్ణ తెలిపారు.

విశాఖలో సామర్లకోట యువకుని మృతి

ప్రజాశక్తి - సామర్లకోట

విశాఖపట్నంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో సామర్లకోట భాస్కర్ కాలనీకి చెందిన యువకుడు షేక్ కాజా మొహిద్దీన్ (24) దుర్మరణం చెందాడు. మృతిని కుటుంబీకులు అందించిన వివరాలు ప్రకారం.. విశాఖపట్నంలోని ఒక ప్రయివేటు సంస్థలో ఉద్యోగం చేస్తుండగా అతనిని చూసేందుకు సామర్ల కోట నుంచి తల్లిదండ్రులు మంగళవారం విశాఖపట్నం వెళ్లారు. ఈ సందర్భంగా యువకుడు మొహిద్దీన్ తల్లిదండ్రులతో కలిసి విశాఖపట్నం బీచ్‌కి వెళ్తుండగా స్కూటీపై వెళుతున్న యువకుని కాన్వెంట్ సెంటర్లో లారీ ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ప్రమాదంపై విశాఖపట్నం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

లారీని ఢీ కొట్టిన కారు: వ్యక్తి మృతి

ప్రజాశక్తి - గొల్లప్రోలు

ఆగివున్న లారీని కారు ఢీ కొట్టిన ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. విశాఖ జిల్లా సింహాచలం ఎస్ఆర్.పురం చెందిన గుంపిన కళ్యాణచక్రవర్తి, గుంపిన రవితేజ అనకాపల్లిలో స్నేహితుని నుంచి కారు తీసుకుని కాకినాడలో ఉన్న వేరే స్నేహితుడికి కారు అద్దెకి ఇవ్వడానికి వెళుతుండగా గొల్లప్రోలు టోల్ ప్లాజా వద్ద అర్ధరాత్రి రెండు గంటల సమయంలో రోడ్డుపక్క మార్జిన్ దిగి మట్టిరోడ్లో పార్కింగ్ చేసిన లారీని ఢీకొ ట్టారు. ఈ ప్రమాదంలో డ్రైవింగ్ చేస్తున్న రవితేజ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. అతని పక్కన కూర్చున కల్యాణ్‌చక్రవర్తి తలకు బలమైన గాయం అయింది. దీంతో అతనిని పిఠాపురం ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రామకృష్ణ తెలిపారు.

వడదెబ్బకు పారిశుధ్య కార్మికుని మృతి

ప్రజాశక్తి - ముమ్మిడివరం

వడగాడ్పునకు గురైన పారిశుధ్య కార్మికుడిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం .. నగర పంచాయతీ లో పారిశుధ్య కార్మికునిగా పని చేస్తున్న కాకి లక్ష్మణ రావు(70) మంగళవారం విధులు నిర్వహిస్తూ, మధ్యాహ్నం ఎండ వేడికి తాళలేక స్పృహ తప్పి పడిపోయాడు. అతనిని హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రభుత్వం ఆసుపత్రిలో అతను చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. మృతుడికి భార్య సూర్యావతి, కుమారుడు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. ఈ ఘటనపై ఎస్ఐ డి జ్వాలా సాగర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

రహదారి భద్రతకు చర్యలు చేపట్టాలి

జిల్లా రహదారి భద్రతా కమిటీ సమావేశంలో కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్

ప్రజాశక్తి - అమలాపురం

తరచుగా గత 4 సంవత్సరాలుగా ప్రమాదాలు సంభవిస్తున్న ప్రాంతాలను బ్లాక్ స్పాట్లుగా గుర్తించి రహదారి భద్రతకు చర్యలను శాఖల సమన్వయంతో చేపట్టాలని కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ జిల్లా రహదారి భద్రతా కమిటీ సభ్యులకు సూచించారు బుధవారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా రహదారి భద్రత కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ రహదారులు రాష్ట్ర అంతర్గత రహదారులుపై ప్రమాదాలు పొంచి ఉన్న మరియు సంభవిస్తున్న ప్రాంతాలలో శాఖల సమన్వయంతో కారణాలను గుర్తించి ఆయా ప్రాంతాలను బ్లాక్ స్పాట్లుగా గుర్తించి స్పీడ్ బ్రేకర్లు, సూచిక బోర్డులు, లైటింగ్ ఏర్పాటు ప్రమాదాలు నియంత్రించడానికి అవసరమైతే కొత్త ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయడం లేదా ఉన్న వాటిని మెరుగుపరచడం చేయాలన్నారు. రహదారి భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించడానికి అవగాహన కార్యక్రమాలు తోపాటుగా 18 సంవత్సరాల నిండిన విద్యార్థులకు డ్రైవింగ్ లైసెన్స్‌ను మంజూరు హెల్మెట్లు ధరించడం వంటి అంశాలలో పాఠశాలలు కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అంతర్గత రహదారులలో 20 మెట్రిక్ టన్నులు దాటి ఓవర్ లోడ్ తో ఇసుకను సరఫరా చేసే వాహనాలపై కేసులు బనాయించాలని రవాణా అధికారులను ఆదేశించారు . మురమళ్ళ జాతీయ రహదారిపై లైటింగ్ భ ట్నవిల్లి పేరూరు జంక్షన్ల వద్ద ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు కామనగరువు వద్ద అప్రోచ్ రోడ్లు టోల్ ప్లాజా వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని బోడిపాలెం పలివెల బ్రిడ్జిలు వద్ద భారీ వాహనాలు రాకపోకలు సాగించకుండా క్రాస్ గడ్డలు అమర్చాలని ఆర్అండ్‌బి అధికారులను ఆదేశించారు. మడికి చెముడు లంక వద్ద సర్వీస్ రోడ్లు ఏర్పాటుకు సంబంధించి ఆక్రమణల తొలగింపును పోలీసులు రెవెన్యూ యంత్రాంగం సహకారంతో ఎన్‌హెచ్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు అదేవిధంగా రోడ్లపై ఎటువంటి ఆక్రమణలు ఇటుక బట్టీలు నిర్వహణ కార్యకలాపాలు లేకుండా రాకపోకలకు అనువుగా తీర్చిదిద్దాలన్నారు టోల్‌ప్లాజా వద్ద కూడా లైటింగ్ సిసి కెమెరాలు అమర్చి నిఘా వ్యవస్థను మెరుగుపరచాలన్నారు రావులపాలెం గ్రామంలో ట్రాఫిక్ నియంత్రణకు ఫ్లైఓవర్ నిర్మాణానికి వచ్చే సమావేశం నాటికి పూర్తిగా అధ్యయనం చేసి డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ సిద్ధపరచాలని ఎన్‌హెచ్‌పిడి సురేంద్రనాథ్ను ఆదేశించారు. జిల్లాలో 40 సంవత్సరాలు పైబడి శిధిలా వ్యవస్థలో ఉన్న వంతెనలన్నింటి స్థితిగతులపై అధ్యయనం చేసి నివేదికను రానున్న సమావేశానికి సిద్ధపరచాలన్నా రు. జిల్లావ్యాప్తంగా ప్రమాదాలు తక్షణమే నివారించేందుకు చేపట్టాల్సిన చర్యలపై కమిటీ సభ్యులు ప్రత్యేక ఫోకస్ పెట్టాలని ఆదేశించారు. టోల్ ప్లాజా కేంద్రాల నుంచి కొంతమేర నిధులు వంతెన నిర్మాణానికి ఇచ్చేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. అదేవిధంగా ఆర్థిక సంఘం నిధులు వంటిల్లు నిర్మాణానికి వీలుగా సమకూర్చేందుకు ప్రయత్నిస్తామన్నారు చాలా చోట్ల సిగ్నలింగ్ బోర్డులు స్పీడ్ బ్రేకర్లు కాలువ గట్ల వెంబడి రెవిట్మెంట్ గోడలు లేక తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయని వీటిపై కూడా అధ్యయనం చేసి నివారణ కొరకు చేపట్టాల్సిన చర్యలపై నివేదిక సిద్ధపరచాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై జరిమానాలు విధించడం తీసుకోవాల్సిన నిర్బంధ చర్యల గురించి, గత సమావేశం మినిట్సుపై తీసుకున్న చర్యలను ఆయన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమీ క్షించారు పోలీస్, రవాణా, మున్సిపల్ కార్పొరేషన్ ఇతర శాఖల సమిష్టి కృషితో రహదారి భద్రతకు పరిపూర్ణమైన నివారణ చర్యలను చేపట్టాలన్నారు జిల్లాలో గత మూడు మాసాలలో జరిగిన రోడ్డు ప్రమాదాల గణాంకాలను విశ్లేషించి ప్రమాదాలకు గల కార ణాలను అడిగి తెలుసుకొని నివారణ చర్యలను తక్షణమే చేపట్టాలని ఆదేశించారు భద్రత చర్యలను సిఫార్సు చేయడం వాటిని అమలు చేయడం. ఇందులో రహదారి మరమ్మతులు రోడ్ల డిజైన్లు మార్పు అభివృద్ధి చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఎస్‌పి బి. కృష్ణారావు, ఆర్అండ్‌బి ఎస్ఇ బి.రాము, సాంకేతిక ఇంజినీర్ సత్య, ఆర్‌టిఒ శ్రీనివాసరావు, దుర్గారావు దొర మున్సిపల్ కమిష నర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా రెండవ దశ రీ సర్వే ప్రక్రియ

ప్రజాశక్తి - అమలాపురం

రీ సర్వే పైలట్ ప్రాజెక్టు పూర్తి కాబడిందని రెండవ దశ రీ సర్వే ప్రక్రియను అత్యంత పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రభుత్వం నిర్దేశత గడువులను విధించిందని స్థానిక ఆర్‌డిఒ కె.మాధవి తెలిపారు .బుధవారం అమరావతి నుండి భూ పరిపాలన ముఖ్య కమిషనర్ కార్యాలయపు కార్యదర్శి ఎస్ ప్రభాకర్ రెడ్డి వివిధ జిల్లాల ఆర్డీవోలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి రెండో దశ రీ సర్వే అవగాహన పెంపొందించారు. ఈ సందర్భంగా ఆమె వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో మాట్లాడుతూ భూ యాజమాన్యం సరిహద్దుల ప్రస్తుత స్థితిని ప్రతిబింబించేలా ఈ రికార్డులను నవీకరించడానికి రీ సర్వే దోహదప డుతుందన్నారు. భూమి యొక్క కొలతలు సరి హద్దుల గురించి ఖచ్చిత మైన సమాచారాన్ని అందించడం ద్వారా ఈ వివాదాలను పరిష్కరించడంలోను రీ-సర్వే ఉపకరిస్తుందన్నారు .భూమి యొక్క భౌతిక లక్షణాలను గుర్తిస్తూ రీ-సర్వే చేయడం వల్ల సర్వే రికార్డులు భూమి యొక్క ప్రస్తుత స్థితిని ఖచ్చితంగా ప్రతిబిం బించేలా భవిష్యత్తు నివేదికలను రూపొం దించాలన్నారు. సర్వే ఆఫ్ ఇండియా వారి సహకా రంతో ఆర్థోరెక్టిఫైడ్ ఇమేజ్‌లను రూపొందిం చడానికి ఖచ్చితమైన ల్యాండ్ సర్వేలను రూపొందించడానికి డ్రోన్‌లు జిపిఎస్ కంటిన్యూయస్‌లీ ఆపరేటింగ్ రిఫరెన్స్ స్టేషన్‌లు వంటి అధునాతన సాంకేతికతలు దోహదపడుతున్నాయన్నారు. మే 15 నాటికి ఎఫ్‌పిఒఎల్‌ఆర్ వెబ్ సైట్ క్లోజ్ అవుతుందని ఈ లోగా ఎఫ్‌పిఒఎల్‌ఆర్ ముటేషన్లు గ్రౌండ్ ట్రూతింగ్ గ్రౌండ్ వాల్యు యేషన్లు వేకట్టరైజేషన్ ప్రక్రియలు పూర్తి చేయాలన్నారు. ప్రతి ప్రక్రియకు ఇకపై నిర్దేశిత గడువులు విధించడం జరిగిందని ఆమె స్పష్టం చేశారు. ముందుగా గ్రామాలు బ్లాక్లు వారీగా సరిహద్దులు గుర్తించి భూ ఖాతాలవారీగా రైతులకు నోటీసులు జారీ చేస్తూ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా భవిష్యత్తులో ఎటువంటి వివాదాలకు ఆస్కారం లేని రీతిలో రీ సర్వేను నిర్వహించాలన్నారు. మే 31 నాటికి 13 నోటిఫికేష న్ జారీ చేయాలన్నారు. ఐదు రోజులు ఆరవ రోజు గ్రౌండ్ వాల్యుయేషన్ ప్రక్రియలు పూర్తి చేయాలన్నారు. జూన్ 21న ఫైనల్ నోటిఫికేషన్ జారీ చేయాలన్నారు జూన్ 27 నుంచి మూడో దశ ఫ్రీ సర్వేను ప్రారంభించాలన్నారు. విఆర్‌ఒలకు వేరే పనులు అప్పగించకుండా తహశీల్దార్లు రీ సర్వే ప్రక్రియలను పర్యవేక్షించి ఆశించిన పురోగతిని సాధించాలన్నారు.కార్యక్ర మంలో సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ సహాయ సంచాలకులు కె.ప్రభాకర్ రావు, తహశీల్దార్లు, విఆర్‌ఒలు సిబ్బంది పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న ఆర్‌డిఒ కె.మాధవి

మే 2 నుంచి రాష్ట్రస్థాయి బీచ్ కబడ్డీ పోటీలు

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

వచ్చే నెల 2వ తేదీ నుంచి కాకినాడ ఎన్‌టిఆర్ బీచ్‌లో రాష్ట్రస్థాయి బీచ్ కబడ్డీ పోటీలను నిర్వహిస్తున్నట్లు ఎంఎల్‌ఎ పంతం నానాజీ తెలిపారు. బుధవారం తన కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మే 2వ తేదీ నుంచి 4వ తేదీ వరకూ నిర్వహించే ఈ పోటీల్లో 13 పురుష, 13 మహిళల జట్లు పాల్గొంటాయని తెలిపారు. సుమారు 45 మ్యాచులు జరిగే ఈ పోటీల్లో 208 మంది వరకు క్రీడాకారులు పాల్గొంటారని చెప్పారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి జాతీయ స్థాయిలో ఎంపికకు అవకాశం ఉంటుం దని వివరించారు. విన్నర్ జట్టుకు రూ.10 లక్షల వరకు మొదటి బహుమతి ఉంటుందన్నారు. ముగింపు కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ హాజరవుతారని తెలిపారు. ఈ సమావేశంలో ఎంపిపి నందిపాటి అనంతలక్ష్మి, రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు జి.వెంకట రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఎంఎల్‌ఎ పరామర్శ

ప్రజాశక్తి - రావులపాలెం

స్థానిక మారుతీ నగర్ లో అగ్ని ప్రమాదంలో ఇళ్లు కోల్పోయిన అడపా ప్రసాద్, తిరపాతిరావు కుటుంబ సభ్యులను ఎంఎల్‌ఎ బండారు సత్యానందరావు పరామర్శించారు. ఈ సందర్భంగా బాధితులకు నిత్యావసర సరుకులు, కూరగాయలను అందజేశారు. అన్ని విధాల అండగా ఉండి తగు న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వ సాయం అందేలా చూడాలని రెవెన్యూ అధికారులకు ఎంఎల్‌ఎ సత్యానందరావు ఆదేశించారు.



పరామర్శిస్తున్న ఎంఎల్‌ఎ సత్యానందరావు



ఎంఎల్‌ఎ ఆధ్వర్యంలో కూటమి శ్రేణుల కొవ్వొత్తులతో ర్యాలీ

ఉగ్రవాద దాడిని ఖండిస్తూ కొవ్వొత్తుల ర్యాలీ

ప్రజాశక్తి- మామిడికుదురు

కాశ్మీర్ లో ఉగ్రవాద దాడిని నిరసిస్తూ డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఎంఎల్‌ఎ గిడ్డి సత్యనారాయణ ఆధ్వర్యంలో బుధవారం పి.గన్నవరం మూడు రోడ్ల జంక్షన్ లో కూటమి శ్రేణులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. జమ్మూ కాశ్మీర్‌లోని బైసరన్ ప్రాంతంలో ఉగ్రవాదులు పర్యాటకులపై చేసిన దారుణ దాడిలో 28 మంది అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయిన ఘటనను జనసేన పార్టీ తరపు ఉగ్రవాదాన్ని ఖండిస్తూ, అమరులకి నివాళులర్పించారు.ఈ యొక్క కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొని తమ సంఘీభావాన్ని తెలియజేశారు

ఉగ్రవాదుల దాడిలో మృతులకు నివాళి

ప్రజాశక్తి - కొత్తపేట

అనంత్‌నాగ్ జిల్లా పహల్గాం వద్ద పర్యాటకులపై మంగళవారం జరిగిన దాడిలో మృతి చెందిన వారికి నివాళులర్పిస్తున్నామని జిల్లా టిడిపి అధికార ప్రతినిధి ముత్యాల బాబ్జి, కొత్తపేట మండల టిడిపి ప్రధాన కార్యదర్శి బూసి భాస్కరరావు అన్నారు. వారు బుధవారం విలేకరులతో మాట్లాడుతూ ఉగ్రవాదుల ఘాతుకాన్ని భారతీయులందరూ తీవ్రంగా ఖండించాలన్నారు.

వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం

ప్రజాశక్తి - గొల్లప్రోలు


మండలంలోని తాటిపత్తి గ్రామంలో వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం పిహెచ్‌సి సిబ్బంది ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గర్భిణులు, బాలింతల ఆరోగ్యం పట్ల తీఉకోవాల్సిన జాగ్ర త్తలపై అవగహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి పర్యవేక్షకులు భాష, రజిమ్ బీమ్, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆలమూరు మండలంలో 92 శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి - ఆలమూరు



సూరపురెడ్డి కీర్తి



పిల్లి పృథ్వీరాజ్

మండల పరిధిలో పదవ తరగతి పరీక్షలకు 728 మంది విద్యార్థులు హాజరు కాగా 672 మంది విద్యార్థులు 92 శాతం ఫలితాలలో ఉత్తీర్ణత సాధించారు. ప్రభుత్వ పాఠశాలలో 536 విద్యార్థులకు 482 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా, ప్రయివేటు పాఠశాలలో192 మంది విద్యార్థులకి గాను 190 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. అలాగే శ్రీ సిద్దార్థ హైస్కూల్ విద్యార్థులు సూరపురెడ్డి కీర్తి భావన 590 మార్కులతో మండల ప్రథమ స్థానంలో నిలవగా, పిల్లి పృథ్వీనాథ్ 588 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలవగా డాక్టర్ బొబ్బా జయశ్రీ జడ్‌పి గర్ల్స్ హైస్కూల్ విద్యార్థిని పిల్లి హారిక 587 మార్కులతో తతీయ స్థానంలో నిలిచింది. ఈ మేరకు బుధవారం ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందిస్తూ మండల విద్యా శాఖ అధికారులు బి.అప్పాజీ, పివి.సుబ్బరాజులు ప్రకటన విడుదల చేశారు.

మీడియా కార్యాలయంపై దాడి అప్రజాస్వామికం

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

సాక్షి మీడియా కార్యాలయంపై కొందరు దాడి చేయడం అప్రజాస్వామికం అని మండల విలేకరుల సమాఖ్య నాయకులు అన్నారు. ఏలూరు జిల్లా సాక్షి మీడియా కార్యాలయం పై మంగళవారం దెందులూరు ఎంఎల్‌ఎ చింతమనేని ప్రభాకరరావు, అతని అనుచరులు దాడి చేయడానికి ఖండిస్తూ కపిలేశ్వరపురం మండల తహశీల్దార్ కార్యాలయం వద్ద బుధవారం విలేకరులు నిరసన తెలిపారు. అనంతరం డిటి వినతి పత్రం అందజేశారు. నాయకులు దేవసహాయం, లెనిన్ బాబు, చిట్టికుమార్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ పుస్తక దినోత్సవం

ప్రజాశక్తి - ఆత్రేయపురం

వాడపల్లి గ్రామం ఫౌండేషన్ ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా బుధవారం ప్రపంచ పుస్తక దినోత్సవం నిర్వహించారు. ఉపాధ్యాయులు అద్దేపల్లి సురేష్, చింతా శ్యాం కుమార్‌లు పుస్తకం యొక్క ఆవశ్యకతను చిన్నారులకు వివరించారు. అనంతరం చిన్నారులు పుస్తకాన్ని చదివి సొంత ంగా కథలను చెప్పారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అద్దేపల్లి సురేష్, చింతా శ్యాం కుమార్ విద్యా కమిటీ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

25న ఎపి గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్ష

ప్రజాశక్తి - అమలాపురం

ఆంధ్రప్రదేశ్ గురుకుల పాఠ శాలలో 2025- 26 విద్యా సంవత్సరం 5వ తరగతి ప్రవేశాలకు సంబంధించిన ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 25వ తేదీ ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు నిర్వ హిస్తారని కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రవేశ పరీక్ష ఫలితాలను మాత్రం మే 14న విడుదల చేస్తారన్నారు. అదే విధంగా ఏప్రిల్ 25 మధ్యాహ్నం 2.30 గంటల నుంచి 5 గంటల వరకు జూనియర్ ఇంటర్‌లో 2025- 26 విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు. ఎపి రెసిడెన్షియల్ జూనియర్ డిగ్రీ కాలేజీల్లో పలు కోర్సుల్లో ప్రవేశ పరీక్ష సైతం ఏప్రిల్ 25న నిర్వహించనున్నారన్నారు. ఈ పరీక్షలు నిర్వహణకు జిల్లా వ్యాప్తంగా రెండు పరీక్షా కేంద్రాలను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ ప్రవేశ పరీక్షల నిర్వహణ కొరకు ఈనెల 25నన జిల్లా కేంద్రమైన అమలాపురంలోని 2 పరీక్షా కేంద్రాలలో శాంతియుతంగా, నిష్పక్షపాతంగా పారదర్శకంగా ప్రవేశ పరీక్షలు నిర్వహించడం కోసం వివిధ శాఖాధిపతులకు విధులు బాధ్యతలు కేటాయించామన్నారు. స్థానిక బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అమలాపురం నందు ఎపిఆర్ఎస్ ఐదో తరగతిలో ప్రవేశం పరీక్ష ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహిస్తారన్నారు. ఎపిఆర్‌జెసి జూనియర్ ఇంటర్లో ప్రవేశ పరీక్ష మధ్యాహ్నం 2:30 గంటల నుంచి 5 గంటల వరకు ఎంజి మున్సిపల్ హై స్కూల్ వి.అగ్రహారం నందు నిర్వహిస్తారన్నారు. ప్రవేశ పరీక్ష కేంద్రాల వద్ద శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ సిబ్బందిని నియమించామని నిరంతరాయంగా విద్యుత్ సరఫరా కొనసాగేందుకు చర్యలు తీసుకున్నామని అన్నారు. పరీక్షా సమయాలలో పరీక్షా కేంద్రాలలో చుట్టుపక్కల జిరాక్స్ కేంద్రాలను మూసివేస్తామన్నారు. పరీక్షా కేంద్రాల్లో పారిశుధ్య పనులు చేపట్టేందుకు అవసరమైన ఏర్పాట్లు చేశామన్నారు. రెండు పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థులకు శుద్ధి చేసిన తాగునీటి సౌకర్యాలను అందిస్తామన్నారు. సిసి టివి పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు.

ఆర్థిక ఫలాలు లబ్ధిదారులకు అందించాలి

ప్రజాశక్తి - అమలాపురం

కేంద్ర ప్రాయోజిత పథకాల ద్వారా ఆర్థిక ఫలాలు లబ్ధిదారులకు అందించడంలో అధికారులు కీలక భూమిక పోషించాలని ఎంపీ జి.హరీష్ మాధుర్ అన్నారు.జిల్లా పరిధిలో అమలవుతున్న కేంద్ర ప్రాయోజిత పథకాలతీరు తెన్నులు, సమస్యలు, ఎదురవుతున్న సవాళ్లు, అధికారుల సమన్వయం తదితర అంశాలపై స్థానిక కలెక్ట రేట్లో బుధవారం జరిగిన దిశ జిల్లాస్థాయి అభివృద్ధి సమన్వయ మానటరింగ్ కమిటీ సమావేశం విభాగాల పరిధిలో కేంద్రం అమలు చేస్తున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, తర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ సామా న్యుల ఆర్థిక స్వావలంబనే లక్ష్యంగా కార్యాచరణ ఉండాలన్నారు. అభివృద్ధి పరంగా విభిన్న చర్యలు చేపడుతూ ప్రత్యేక కార్యాచరణ రూపొందించి ముందుకు వెళ్లాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి వాటి ద్వారా కలిగే ప్రయోజనాల గురించి ప్రజలకు వివరిస్తూ, విస్తత అవగాహన కల్పించాలన్నారు ఈ కార్యక్ర మంలో కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్, జిల్లా పరిషత్ సిఇఒ వివిఎస్.లక్ష్మణ్ రావు, ప్రజాప్రతినిధులు, జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ హరీష్